RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:44 SUNDAY,JULY 12,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :44 ఆదివారం, జూలై 12, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అయోధ్య రాముడి విరాళాల చోరీపై రంగంలోకి సుప్రీంకోర్టు

**ఈనెల 13న కీలక విచారణ**



అయోధ్య రామ మందిరం విరాళాల చోరీ మరియు నిధుల దుర్విని యోగంపై దాఖలైన కీలక పిటిషన్లను ఈ నెల 13 (సోమవారం)న సుప్రీం కోర్టు విచారించనుంది. 2

## తుంగభద్రకు పోటెత్తిన వరద

**మరో 4 రోజులు ఇలాగే ఉంటే శ్రీశైలానికి నీళ్లు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కర్ణాటక రాష్ట్రం పశ్చిమ కనుమల్లో కురుస్తున్న వర్షాలకు తుంగభద్రకు ఆశాజనకంగా వరద మొదలైంది. ఆలస్యంగానైనా వరద చేరికతో తుంగభద్ర డ్యాంలో జలకళ కనిపిస్తుంది.తెలుగు రాష్ట్రాలకు జీవనాడి శ్రీశైలం జలాశయం తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. 2

## రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు

-సర్'లో తప్పనిసరిగా పాల్గొనాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ఒక వ్యక్తి రెండు చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టవిరుద్ధమని, ఉద్దేశపూర్వకంగా రెండు చోట్ల ఓటు నమోదు చేయించుకున్నట్లు తేలితే ఏడాది వరకు జైలు మిగతా12లో

# కాళేశ్వరంపై హరీశ్‌రావు సూచనల మేరకే ఈటల రాజేందర్ మాట్లాడారు..



## కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చింది..

తెలంగాణ పత్రిక : కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్ని స్తున్నామని అన్నారు. కేసీఆర్ హయాం లో 2019 జూన్ 21వ మిగతా2లో

**వియత్నాం బోటు ప్రమాదం.. తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం** 2




## తెలంగాణలో పెట్టుబడులకు ఎమిరేట్స్ ఆసక్తి

**సీఎం రేవంత్‌రెడ్డితో కీలక చర్చలు**

-రేవంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహమ్మద్ సార్ధన్

-రాష్ట్రానికి ఎమిరేట్స్ సేవలను పెంచాలని కోరిన రేవంత్

-రాష్ట్రానికి రెండు కొత్త విమానాశ్రయాలు వస్తున్నాయని చెప్పిన సీఎం

తెలంగాణ పత్రిక : తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఎమిరై ట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్ధన్ శనివారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పలు మిగతా2లో

## సెమీకండక్టర్ రంగంలో మరో మైలురాయికి చేరిన తెలంగాణ..



తెలంగాణ పత్రిక : సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ (కెమికల్ మెకానికల్ పాలిషింగ్) ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివా రం ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, మిగతా2లో

## రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి

**కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం**



-షాబాద్, దైవాలగూడ ప్రాంతాల్లో ఆరుగురిని హత్య చేసిన రాజ్ కుమార్

-తనపై పోక్సో కేసు పెట్టి జైలుకు పంపించారని కక్ష

-బెయిల్ పై బయటకు వచ్చిన వెంటనే హత్యలు చేసిన వైనం

2

## గంటల్లోనే చెన్నై, ముంబై.. తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్లు

తెలంగాణ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా అవతరించబోతోందన్న అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్ నుంచి విజయవాడకు గంటలో చేరుకోవచ్చన్న రైల్వే మంత్రి

తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయని వ్యాఖ్య



తెలంగాణ పత్రిక :దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టను న్న ఏడు బుల్లెట్ రైళ్లలో, ఏకంగా మూడు రూట్లు తెలంగాణకే దక్కడం విశేషమని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని మోదీ ప్రత్యేక మిగతా2లో



## ఏపీపై తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫోకస్..

- ఏపీలో విద్యాసంస్థల విస్తరణకు మల్లారెడ్డి శ్రీకారం
- తిరుపతిలో మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటు
- వర్సిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి

తెలంగాణ పత్రిక : తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.. ఏపీలో తన విద్యాసంస్థల సామ్రాజ్యాన్ని విస్తరించే దిశగా కీలక అడుగు వేశారు. తిరుపతిలో 'మల్లారెడ్డి డీమ్డ్ 2లో

## ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాం
- ఇప్పటివరకు 11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు జరిగాయి



తెలంగాణ పత్రిక సూర్యాపేట: తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మిగతా2లో

## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు



మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకుండానే కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయవచ్చన్న కేటీఆర్

100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని వ్యాఖ్య

కాళేశ్వరంను బద్నాం చేయాలనే కుట్రతోనే నీళ్లు ఇవ్వడం లేదని ఆరోపణ

తెలంగాణ పత్రిక : తెలంగాణలో సాగునీటి సంక్షోభం, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ భవన్‌లో మిగతా2లో

# కాళేశ్వరంపై హరీశ్‌రావు సూచనల మేరకే ఈటల రాజేందర్ మాట్లాడారు..

కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించారని తెలిపారు. శనివారం సచివాలయంలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వియత్నాం బోటు ప్రమాదం.. తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై సీఎం వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ ప్రమాదంలో తెలుగు వారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. బాధితుల కుటుంబాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు వివరించారు. 4 హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసినట్లు చెప్పుకొచ్చారు. సమాచారం కోసం వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సీఎం రేవం త్‌రెడ్డి సూచించారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో మైలురాయికి చేరిన తెలంగాణ

జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబా టులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించను న్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్న ట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి

నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణం సహాయం అందించాలని, మానసిక-సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని సీతక్క హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. కేసు వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన దారుణ హత్యల వెనుక పోక్సో కేసు కక్ష ఉందని పోలీసు దర్యాప్తు వెల్లడైంది. నిందితుడు రాజ్‌కుమార్ (28) తనపై పోక్సో కేసు నమోదు చేసి జైలు పంపిన బాలిక, ఆమె తల్లి, నానమ్మను కత్తితో నరికి చంపాడు. అనంతరం తన భార్య సరిత (పార్వతి సరిత), 3 ఏళ్ల కుమార్తె, 2 ఏళ్ల కుమారుడిని కూడా కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘోర ఉదంతంలో మొత్తం ఆరుగురు మృతి చెందారు. గత మే 16న బాలికను వేధించాడని ఆమె తల్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి మే 26న రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. శుక్రవారం బెయిల్‌పై విడుదలైన వెంటనే ఈ దారుణం చేశాడని పోలీసులు తెలిపారు.

# తుంగభద్రకు పోటెత్తిన వరద...!

కర్ణాటక రాష్ట్రం పశ్చిమ కనుమల్లో కురుస్తున్న వర్షాలకు తుంగభద్రకు ఆశాజనకంగా వరద మొదలైంది. ఆలస్యంగానైనా వరద చేరికతో తుంగభద్ర డ్యాంలో జలకళ కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాలకు జీవనాడి శ్రీశైలం జలాశయం తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. గత ఏడాది ఈ సమయానికే గేట్లెత్తి దిగువకు నీటిని విడుదల చేస్తే.. ఈ ఏడాది నీటి చుక్క జాడ లేదు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కి..శ్రీశైలం గేట్లు ఎత్తే అద్భుత ఘట్టం కోసం తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. రాయలసీమ జిల్లాలకు ప్రాణాధారమైన తుంగభద్ర జలాశయానికి శుక్రవారం (జూలై 10) ఉదయనికి 40వేల క్యూసెక్కులు పైగా వరద వచ్చి చేరుతుంది. ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. డ్యాం గరిష్ట నీటి మట్టం 1,633అడుగులు, ప్రస్తుతం 1596.34 అడుగులుగా ఉంది. డ్యాం పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.155 టీఎంసీల వరద చేరింది. ఎగువన తుంగ డ్యాంకు వరద పోటెత్తడంతో 22 గేట్లెత్తి 26,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో తుంగభద్ర జలాశయానికి సగటున 44,315 క్యూసెక్కులు వరద చేరుతుందని టీబీపీ బోర్డు అధికారులు తెలిపారు. గత ఏడాది ఈ సమయానికి 1,624.81 అడుగల లెవల్లో 75.934 టీఎంసీలు చేరడమే కాకుండా 52,423 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండడంతో గేట్లు ఎత్తేసి 61.145 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. ఈ ఏడాది ఆలస్యంగా వరద ప్రవాహం ప్రారంభమైంది. కృష్ణమ్మ కోసం ఎదురుచూపులు తెలుగు రాష్ట్రాల్లో కీలకమైన శ్రీశైలం జలాశయానికి నీటి జాడ కనిపించడం లేదు. గత ఏడాది జూలై 8న సీఎం చంద్రబాబు శ్రీశైలం క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువన నాగార్జున సాగర్?కు నీటిని విడు దల చేశారు. ప్రస్తుతం కనుచూపు మేరలో కూడా ఆ పరిస్థితి కనిపించడం లేదు. డ్యాం గరిష్ట నీటి మట్టం 885 అడుగుల కాగా, ప్రస్తుతం 821.60 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, 42.0197 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది.

## రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు...!

ఒక వ్యక్తి రెండు చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టవిరుద్ధమని, ఉద్దేశపూర్వకంగా రెండు చోట్ల ఓటు నమోదు చేయించుకున్నట్లు తేలితే ఏడాది వరకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --సర్)పై ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు 'సర్' ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) అందజేయాలని పేర్కొన్నారు. ఈ నిబంధనలో ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి సహా ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారం అందకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాంటి వారు నేరుగా ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 'సర్' ప్రక్రియ వేగంగా కొనసాగుతుండగా, పట్టణ ప్రాంతాల్లో చిరునామా మార్పులు, నివాస ధ్రువీకరణ వంటి సమస్యల కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. కొన్ని ప్రాంతాల్లో బీఎల్‌వోలకు పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం వల్ల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీలో జాప్యం జరిగినట్లు గుర్తించామని, వారికి అవసరమైన శిక్షణ, మార్గదర్శకాలు అందించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితా పరిశుద్ధతను కాపాడేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సకాలంలో ధృవీకరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు

తెలంగాణలో సాగునీటి సంక్షోభం, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన కేటీఆర్ మాట్లాడుతూ.. రాజకీయ కక్షతో సీఎం రేవంత్ రెడ్డి రైతాంగాన్ని నిలువునా ముంచేస్తున్నారని మండిపడ్డారు. రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ఇచ్చిన నివేదికను చూసి సీఎం సోయి తెచ్చుకోవాలని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చని ఫోరం సూచించిందని తెలిపారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద 96.79 మీటర్ల నీటి ప్రవాహం ఉందని చెప్పారు. 94 మీటర్ల లభ్యత వద్దే పంపులు ఆన్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారన్నారని... ఈ లెక్కన నీటిని పంప్ చేయవచ్చని అన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నా ఈ ప్రవాహం మరో 100 రోజులు కొనసాగుతుందని... రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే గోదావరి బేసిన్‌లోని అన్ని జలాశయాలను నింపి తెలంగాణను సస్యశ్యామలం చేయవచ్చని కేటీఆర్ వివరించారు. కానీ రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే కుట్రతో నీళ్లివ్వడం లేదని ఆరోపించారు. 'ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు' అని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన కొనసాగితే కాంగ్రెస్‌కు 117 సీట్లు కాదు కదా... 7 సీట్లు కూడా రావని హెచ్చరించారు.

## తెలంగాణలో పెట్టుబడులకు ఎమిరైట్స్ ఆసక్తి..

ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్ A-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ MRO ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై సానుకూలంగా ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ స్పందించారు.

## గంటల్లోనే చెన్నై, ముంబై.. తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్లు

ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ వల్లే రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టులు వచ్చాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ దేశంలోనే ఒక పెద్ద బుల్లెట్ ట్రైన్ హబ్‌గా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విప్లవాత్మక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయాలు ఊహించని విధంగా తగ్గిపోతాయన్నారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగరవాసులకు ఈ రైళ్లతో ప్రయాణ కష్టాలు పూర్తిగా తీరిపోనున్నాయి. బుల్లెట్ రైలు ఎక్కితే హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం ఒక గంట పది నిమిషాల్లోనే చేరుకోవచ్చని రైల్వే మంత్రి వివరించారు. అలాగే వ్యాపార రాజధాని ముంబైకి రెండు గంటల ఇరవై నిమిషాలు, అటు చెన్నై నగరానికి కేవలం రెండు గంటల్లోనే దూసుకుపోవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ దేశ రవాణా రంగంలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఇదే గ్యాప్‌లో ఈ ప్రాజెక్టుల క్రెడిట్ కోసం కొందరు పాకులాడుతున్నారంటూ విపక్షాలపై మంత్రి మండిపడ్డారు. దీని పూర్తి క్రెడిట్ ప్రధాని మోదీకే దక్కుతుందని, గత యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో కేవలం రూ. 800 కోట్లు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం ఒక్క తెలంగాణకే ఏకంగా రూ. 5000 కోట్ల రైల్వే నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. ఈ నిధుల వరద వల్లే రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయనిస్పష్టం చేశారు.

## ఏపీపై తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫోకస్..

తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.. ఏపీలో తన విద్యాసంస్థల సామ్రాజ్యాన్ని విస్తరించే దిశగా కీలక అడుగు వేశారు. తిరుపతిలో 'మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ వర్సిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని తిరుమలలో వెల్లడించారు. నిన్న ఉదయం శ్రీవాణి ట్రస్ట్ దాతగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. గత 35 ఏళ్లుగా విద్యా రంగంలో సేవలు అందిస్తున్నానని, తిరుపతిలో యూనివర్సిటీ స్థాపించాలన్న తన చిరకాల కల నెరవేరిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 2025లోనే ఈ ఆలోచన చేశానని, శ్రీవారి దయతో ఇప్పుడు అది కార్యరూపం దాల్చిందని తెలిపారు. తెలంగాణలో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, డీమ్డ్ యూనివర్సిటీలతో బలమైన నెట్‌వర్క్‌ను నిర్మించుకున్న మల్లారెడ్డి, ఇప్పుడు ఇతర రాష్ట్రాలపైనా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఆయన గతేడాది తిరుపతిలో ఒక ఇంజనీరింగ్ కళాశాలను కొనుగోలు చేశారు. అదే ఏడాది నవంబర్‌లో విశాఖపట్నంలోనూ మరో కళాశాలను కొనుగోలు చేసినట్లు గతంలోనే వెల్లడించారు. శ్రీవారి ఆశీస్సులతో దేశవ్యాప్తంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలన్నది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. పాల వ్యాపారంతో జీవితం ప్రారంభించి, విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా ఉన్నత స్థాయికి ఎదిగిన మల్లారెడ్డి, ఇప్పుడు తన 'మల్లారెడ్డి' బ్రాండ్‌ను ఏపీకి విస్తరిస్తున్నారు. అయితే, గతేడాది కొనుగోలు చేసిన కాలేజీ ప్రాంగణంలోనే ఈ డీమ్డ్ వర్సిటీని అభివృద్ధి చేస్తారా? లేక కొత్త ప్రాంగణాన్ని ఎంచుకుంటారా? అనే దానిపై రానున్న రోజుల్లో స్పష్టత రానుంది.

## అయోధ్య రాముడి విరాళాల చోరీపై రంగంలోకి సుప్రీంకోర్టు

అయోధ్య రామ మందిరం విరాళాల చోరీ మరియు నిధుల దుర్వినియోగంపై దాఖలైన కీలక పిటిషన్లను ఈ నెల 13 (సోమవారం)న సుప్రీంకోర్టు విచారించనుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ మోహన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ విచారణను చేపట్టబోతోంది. సోమవారం ఉదయం న్యాయస్థానం కార్యకలాపాలు ప్రారంభమైన వెంటనే విచారించాల్సిన అత్యవసర కేసుల జాబితాలో (కాజ్ లిస్ట్) ఈ పిటిషన్లను చేర్చారు. కోట్లాది మంది భక్తులు సమర్పించిన విరాళాల రక్షణ మరియు పారదర్శకతకు సంబంధించిన అంశం కావడంతో ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు అందిన విరాళాల చోరీకి సంబంధించి, కేవలం స్థానిక పోలీసు దర్యాప్తు మాత్రమే సరిపోదని పిటిషనర్లు తమ పిటిషన్లలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)చేత నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ జగిత్యాలలో కేవలం 27.8 శాతం మాత్రమే నమోదు

-ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం.
-పాల్గొన్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,ఎల్.రమణ,దావ వసంత సురేష్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 11





ఎస్ఐఆర్ నమోదు లో ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలు,నమోదు ప్రక్రియ వివరించారు.ఈ సందర్భంగా తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఏస్ఐఆర్ నమోదు రాష్ట్ర కమిటీ లో సభ్యుడిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జిగా ఎమ్మెల్సీ రమణకు బాధ్యతలు అప్పగించారు.ఓటు నమోదులో ఆధార్ కార్డు కు అనుగుణంగా నమోదు చేయాలి. ప్రజలను కలుసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ప్రజల సమస్యలు తెలుసుకోవాలి, పరిష్కారం కోసం కృషి చేయాలి.జగిత్యాల మున్సిపాలిటీ అవినీతిమయం అయింది.మున్సిపల్ లో అవినీతి పై ప్రతిపక్ష సభ్యులు దృష్టి సారించాలి. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావడమే కాకుండా అర్హుల ఓట్లు కాపాడాల్సిన బాధ్యత ఉన్నది. ఉపాధి కోసం వలస వెళ్లిన వారు ఆందోళన చెందవద్దు. ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరు జూలై 24 లోగా ఎస్ఐఆర్ పత్రం సమర్పించాలి లేనట్లైతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది.కేటీఆర్ సూచనల మేరకు పార్టీ పరంగా బూత్ లెవెల్ ఏజెంట్ ప్రతి ఒక్కరిని కలిసి సర్ నమోదులో భాగస్వాములు కావాలి.ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ జీవన్ రెడ్డి తో కల్సి పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది.బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. జగిత్యాల 2009 లో జగిత్యాలలో 30 వేల ఓట్లు నకిలీ ఓట్లు తొలగించి,కొత్తగ దాదాపు 25 వేల ఓట్లు నమోదు చేయించినం.జూబ్లీహిల్స్ లో వలస వెళ్లిన వారు,మరణించిన వారి ఓట్లు ఉన్నట్లు గుర్తించినం.ఈ విషయం ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్లినం.రాష్ట్ర వ్యాప్తం గా 20 నియోజక వర్గాల్లో 17 శాతం నకిలీ ఓట్లు ఉన్నాయి.ప్రతి ఓటరును కలిసే అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జీవన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన జీవన్ రెడ్డి నాయకత్వంలో ఉత్సాహకంగా సమావేశాలు నిర్వహించుకున్నాం. ఓటరును కలుసుకోవడంలో నాయకులు, కార్యకర్తలు చొరవ చూపుకోవాలి. ఎస్ఐఆర్ లో నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా, వారి హక్కులు కాపాడేందుకు బీఆర్ ఎస్ పార్టీ మాత్రమే కృషి చేస్తుంది.దావ వసంత సురేష్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో బీఎల్ఓకు సహాయకారిగా అధికారులను నియమించాలి. జగిత్యాలలో 27.8 శాతం మాత్రమే నమోదు అయినట్టు అధికారులు చెబుతున్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు పారదర్శకంగా ఎస్ఐఆర్ పై మరింత అవగాహన కల్పించి ప్రక్రియ కొనసాగించాలి. ఓటును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి,బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, పార్టీ శాసన మండలి ఉప నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్,నాయకులు,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం 8 నెలలుగా కృషి చేస్తున్న

-విలేకరుల సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 11



కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు గురించి 8నెలలుగా కృషి చేస్తున్న. కొంత ఆలస్యం అయింది. వాళంతరి అనేది అటానమస్, వాటర్ అండ్ ల్యాండ్ రీసెర్చ్ సంస్థ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయం పై దృష్టి సారించాయి.అందువల్ల కెవి కి కొంత స్థలం కేటాయింపు విషయం లో ఆలస్యం అయింది. వాలాంతరి లో శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కేంద్రీయ విద్యాలయం తో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కూడా తక్కువ స్థలం కేటాయించారు గమనించాలి.భారత దేశంలో దాదాపు అన్ని జిల్లాలకు కేంద్రీయ విద్యాలయలు ఇప్పటికే మంజూరు అయ్యాయి. కేంద్రీయ విద్యాలయం సీబీఎస్సీ స్కూల్ మాత్రమే అని, కొందరు కేంద్రీయ విశ్వ విద్యాలయంగా మాట్లాడడం విడ్డూరంగా ఉంది అన్నారు. అరవింద్ ఎంపీగా గెలిచిన 7సం,లకు మంజూరు అయింది. జగిత్యాలకు నవోదయ మంజూరు చేయాలని కోరాను,కానీ కోరుట్ల లో ఏర్పాటు చేశారు.కేవీ డిప్యూటీ డైరెక్టర్, డిఈఓ, కలెక్టర్ ,కేవీ కరీంనగర్ ప్రిన్సిపల్ వచ్చి పాత ఎస్పీ కార్యాలయం లో నిర్వహణకు ఆమోదం తెలిపారు. 6 నెలల క్రితం భవనం కేటాయించడం జరిగింది. చల్గల్ లో 5ఎకరాల భూమికి కలెక్టర్ అడ్వాన్స్ పోసిషన్ ఇచ్చారు.పూర్తి స్థాయి లో కేంద్రీయ విద్యాలయం కేటాయింపులకు మాత్రం క్యాబినెట్ ఆమోదం కావాలని తెలిసి,మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆమోదం కోసం ప్రయత్నం చేయడంతో రేపు భూమిపూజ చేస్తున్నాం.కేంద్రీయ విద్యాలయం కోసం నేను చేసిన ప్రయత్నం ఆధారాలతో సహా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు.కొందరు పోరాటం చేశాం అనడం హాస్యాస్పదంగా ఉంది. కేంద్రీయ విద్యాలయం భవనం త్వరగా పూర్తి చేయటానికి ఎంపీ కృషి చేయాలని,రెగ్యులర్ సిబ్బంది బోధించేలా చొరవ తీసుకోవాలని అన్నారు.మంత్రులు,ఎంపీతో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.రేపటి భూమిపూజ గురించి ఎంపీ, మంత్రితో మాట్లాడడం జరిగింది.అభివృద్ధి పనుల విషయంలో నాకు ఎలాంటి బెషజాలాలు లేవని అన్నారు.విద్యార్థుల కు నాణ్యమైన విద్య బోధన ముఖ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలి



-బిఆర్ఎస్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 11.

గోదావరి జలాలతో తక్షణమే నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో పదేపదే అబద్ధాలను చెబుతూ నిజాలను చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని విమర్శలు చేసినప్పుడే ఆ పార్టీ కాళేశ్వరంపై ఇంత కక్షపూరితంగా ఉందో అర్థమైంది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుని ప్రారంభించి గోదావరి జలాలను ఎత్తిపోస్తే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది అని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుని ప్రారంభిస్తే కెసిఆర్ కు ఆ ఘనత దక్కుతుంది అని కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు చేస్తుంది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ కేటీఆర్ పైన కక్ష ఉంటే తమ అందరి పైన కేసులు పెట్టుకోవాలి అని రైతులను మాత్రం ఇబ్బందులకు గురి చేయవద్దు అని విన్నవించారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడవద్దన్నారు ఇప్పటికే వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే గోదావరి జలాలను వినియోగించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు .కాళేశ్వరం ప్రాజెక్ట్ దేశం గర్వించదగ్గ ప్రాజెక్టు అని గతంలో మంత్రి హోదాలో సభాపతి హోదాలో పోచారం శ్రీనివాసరెడ్డి అనేక పర్యాయాలు ప్రశంసించడం జరిగింది అని ఇప్పుడు ఆ ప్రాజెక్టుపై ఎందుకు నోరు విప్పడం లేదు అని ఆయన ప్రశ్నించారు .తక్షణమే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పై నోరు విప్పి గోదావరి జలాలతో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలి అని డిమాండ్ చేశారు. గతంలో నియోజకవర్గ రైతులను కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తీసుకొని వెళ్లి గొప్పలు చెప్పిన పోచారం శ్రీనివాసరెడ్డి ఇప్పుడు పార్టీ మారగానే ప్రాధాన్యత మారిందా అని ఆయన ప్రశ్నించారు గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన పోచారం శ్రీనివాసరెడ్డి ఇప్పుడు మరో వ్యవసాయ శాఖ మంత్రి కింద ఆ శాఖకు సలహాదారునిగా పనిచేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. వ్యవసాయ శాఖ సలహాదారునిగా పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ సలహాలు ఇస్తున్నారో జవాబు చెప్పాలి అని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో సాగునీటి కోసం రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళనలకు సిద్ధం కానున్నాయి అని స్పష్టం చేశారు. వారం రోజుల్లో బాన్స్వాడ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతుల పంటలు ఎండుతున్నాయి అని తక్షణమే గోదావరి జలాలతో నిజాంసాగర్ ను నింపి రైతులను కాపాడాలి అని లేనట్లయితే రోడ్డెక్కి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి నార్ల రత్నకుమార్ మోర్ కిషన్ తేల రవికుమార్ సూధం నవీన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఫరూక్ వర్ని మండల నాయకులు జంగం చిన్న గంగప్ప దాసు కోటగిరి మండల నాయకులు గంగా ప్రసాద్ గౌడ్ అరవింద్ బాబు పటేల్ కమ్మరి విజయ్ సందీప్ జలాల్ వడ్ల ఉమాకాంత్ యోగేష్ మంజునాథ్ సాయిలు మాస్కుల దత్తు శివ పత్తి గజేందర్ మేత్రి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



## సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన ఎమ్మెల్సీ ఎల్. రమణ



జగిత్యాల, జూలై 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీకి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ సీఎం సహాయనిది నుండి 9 మంది లబ్ధిదారులకు మంజూరైన 1లక్ష 50 వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్సీ తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము తోట హరీష్ మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ రాయికల్ మండలం ప్రధాన కార్యదర్శి కొండపల్కల రత్నాకర్ రావు తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 11

జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ,ఎస్ఐఆర్ పై పట్టణ కో ఆర్డినేటర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రతి వార్డులో ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన చేపట్టాలని,బీఎల్ఓ లు పంపిణీ చేసిన ఓటర్ గణన పత్రాలలో సరైన సమాచారం పూరించే విదంగా వార్డు ప్రజలతో కలిసి చొరవ తీసుకోవాలి.వార్డులో ఇంటింటి కి గణన పత్రాలు పంపిణీ చేసిన కుటుంబాలు,ఇంకా గణన ఫారం అందుకొని కుటుంబాల సంఖ్య తెలుసుకోవాలి.పెండింగ్లో ఉన్న కుటుంబాల వివరాలు తీసుకోనీ వారి వివరాలు నమోదు కు చొరవ తీసుకోవాలి.ధృవీకరణలో ఉన్న లోపాల నివారణ కు చర్యలు తీసుకోవాలని,అర్హులైన ప్రతి కుటుంబం సర్వేలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని,ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు,ప్రజల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం పార్టీ దృష్టికి తీసుకురావాలి అని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.నిర్దేశిత గడువులో సర్వే పూర్తి చేయడానికి బీఎల్ఏ లు కార్యాచరణ చేపట్టాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,పట్టణ అధ్యకులు కొత్త మోహన్ ,పట్టణ నాయకులు కో ఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థుల పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 11

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్,కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థుల కోసం సబ్-ఇన్స్పెక్టర్,కానిస్టేబుల్ పోస్టుల కోసం ఉచిత కోచింగ్ నిర్వహించబడుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జగిత్యాల కె.వై.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఒదీని ద్వారా జరల్ స్టడీస్,ఎబిలిటీ, రీజనింగ్, ఇంగ్లిష్, తెలుగు,ఉర్దు, ఫిజికల్ ఫిట్నెస్ అక్టివిటీ కోచింగ్ ఇవ్వబడుతుంది. దరఖాస్తుల ప్రారంభ తేదీ 07. దరఖాస్తు సమర్పణ చివరి తేదీ13 తరగతుల ప్రారంభ తేదీ 15. సబ్-ఇన్స్పెక్టర్ (50) సీట్లు. పోలీసు కానిస్టేబుల్ (100) సీట్లు. అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ www.tgprb.in ద్వారా దరఖాస్తును సమర్పించవచ్చు. అవసరమైన ధృవపత్రాలు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్,డిగ్రీ జిరాక్స్ ప్రతులు,ఆధార్ కార్డు,రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు. దరఖాస్తు చేయవలసిన కార్యాలయం తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, గోషామహల్ హైదరాబాద్. వివరాలకు 040-23236112, 9059050062 directormscccctelangana@gmail. com ను సంప్రదించవచ్చు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేసుకోవాలని కోరడమైనది.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా చిన్నారులకు పలకలు, అరటిపండ్ల పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం చిన్నారులకు పలకలు,అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొనుకటి హరీష్ పాల్గొని విద్యార్థులకు పలకలు, అరటిపండ్లు అందజేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



పాపన్నపేట, జూలై 11:(తెలంగాణ పత్రిక)

కుర్తివాడ గ్రామానికి చెందిన గుడ్లోల్ల సంజీవులు అనారోగ్యంతో మృతి చెందగా... నేడు (శనివారం) గ్రామ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నె వెంకటేశం, పార్టీ నాయకులు బుర్ర కిష్టా గౌడ్, కొత్తూరి శ్రీనివాస్, సిద్ధిరాం రెడ్డి, మోహన్ రావు, అభి,విల్సన్,వడ్ల మధు, జంగం సంగమేశ్వర్, పుట్టి కిరణ్, కాదురి రాజు, రమేష్, వెంకట్ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్ల పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మానువాడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం రమ, లక్ష్మణ్ పాల్గొని చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు అందజేసి వారి ఆనందంలో భాగస్వాము లయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆల్ఫోర్స్ పాఠశాలలో నమూనా ఎన్నికలు విజయవంతం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, ఎన్నికల విధానంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో శనివారం మల్యాల ఆల్ఫోర్స్ ఎన్ఎస్‌వి పాఠశాలలో నమూనా (మాక్) ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. సరస్, లక్ష్య, ధ్రువ్, తేజస్ అనే నాలుగు హౌస్‌లకు చెందిన విద్యార్థులు తమ హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను నిజమైన ఎన్నికల మాదిరిగా నిర్వహించడంతో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ పాఠశాలలు, కళాశాలల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఎన్నికల విధానం, ఓటు విలువపై



విద్యార్థులకు చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఎన్నికల ఫలితాల్లో సరస్ హౌస్ కెప్టెన్‌గా ఎస్. సాయి ప్రహర్ష, వైస్ కెప్టెన్‌గా టి. అశ్విత్ రెడ్డి, ధ్రువ్ హౌస్ కెప్టెన్‌గా ఎస్. హిమవర్షిణి, వైస్ కెప్టెన్‌గా ఎం. సమన్విత్ రెడ్డి, లక్ష్య హౌస్



కెప్టెన్‌గా జె. సాత్విక, వైస్ కెప్టెన్‌గా ఎస్. వరుణ్ రెడ్డి, తేజస్ హౌస్ కెప్టెన్‌గా ఎం.డి. సానియా, వైస్ కెప్టెన్‌గా కె. రిష్విక్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన హౌస్ కెప్టెన్‌లు, వైస్ కెప్టెన్‌లను డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించి, నాయకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం




**-భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం**
**-మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి**
**-రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు**
**-సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి**
**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి**
**-ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందించాలి**
**-భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రతినిధి జూలై-11 ( తెలంగాణపత్రిక )

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షవీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.

**సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ,**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య, సురేష్, ఏ.డి.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి




**-ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలి**
**-రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**-అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూముల రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలువురు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. రీ సర్వే పురోగతి, ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆయా జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాల పై ఆరా తీశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించామని తెలిపారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వే విధులకు ముందుకు రాని లైసెన్స్ సర్వేయర్లకు సమాచారం చేరవేసి.. ముందుకు రాని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనా మా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, మట్టి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోగా రెసిడెన్షియల్ బాలికలకు, 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలో భూముల రీ సర్వే షెడ్యూల్ ప్రకారం సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దానికి కావలసిన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని ఆదేశించారు. నక్ష సర్వే గడువులోగా పూర్తి చేయాలని, దాని సిబ్బందిని సైతం భూముల రీ సర్వే లో వినియోగించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సర్వే ఏడీ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.




# బిఆర్ఎస్ కార్యకర్తలు సర్ సర్వేలో చురుకుగా పాల్గొనాలి

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 11.

బి.ఆర్.ఎస్ కార్యకర్తలు సర్ సర్వే లో చురుకుగా పాల్గొనాలి అని కోటగిరి మండలం బిఆర్ఎస్ నాయకులు మోరే కిషన్ తేల రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలోని వివిధ బూతులలో సర్ సర్వేలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. సర్వే పారాలను అందించారు. పూర్తి చేసిన సర్వే పారాలను బిఎల్ఓలకు అందించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే పారాలను పంపిణీ చేయడంతో పాటు వాటిని పూర్తి చేయడం పట్ల అవగాహన కలిగించాలి అని సూచించారు. సర్ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలు తీసుకోవాలి అన్నారు .పార్టీ బూతుల వారిగా కేటాయించిన



బిఎల్ఏలు తప్పనిసరిగా రోజువారి సర్వేలో భాగస్వాములు కావాలి అని అన్నారు. విఠలేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సర్వేను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు వడ్ల ఉమాకాంత్ గంగా ప్రసాద్ గౌడ్ యోగేష్ మంగలి విట్టల్ సందీప్ మంజునాథ్ మాస్కుల దత్తు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా రైతు భరోసా జిల్లాలో రూ.318.42 కోట్ల నిధుల జమ

**-1.78 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా**
**-రైతు భరోసా నిధులను ఇతర బకాయిలకు సర్దుబాటు చేయొద్దు.**
**-బ్యాంకులకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 11




వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చ డంతో పాటు రైతులకు సాగు పెట్టుబడికి అవసరమైన ఆర్థిక తోడ్పాటును సకాలంలో అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం విడతల వారీగా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,78,828 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.318.42 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేయడం ద్వారా పంపిణీ ప్రక్రియను పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకింగ్ శాఖల సమన్వయంతో పారదర్శకంగా, వేగవంతంగా నిధుల పంపిణీ నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు భరోసా, రైతు బీమా, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, సాగునీటి సౌకర్యాల కల్పన తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు సాగు పెట్టుబడిపై ఆర్థిక భరోసా కల్పించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో జమయ్యే నిధులను బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లోనూ రుణ బకాయిలు, సేవా ఛార్జీలు లేదా ఇతర బకాయిల పేరుతో నిలుపుదల చేయడం, డెబిట్ చేయడం లేదా సర్దుబాటు చేయరాదని జిల్లా కలెక్టర్ అంకిత్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సాగు పెట్టుబడి కోసం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పూర్తి మొత్తంలో రైతుల వినియోగానికి అందుబాటులో ఉండేలా అన్ని బ్యాంకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు భరోసా నిధులపై ఎలాంటి అనధికారిక కోతలు విధించకుండా ప్రభుత్వం జమ చేసిన మొత్తాన్ని రైతులకు పూర్తిగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## యువకులు సేవా భావం పెంపొందించుకోవాలి

**-ఊరుకోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం లో సర్పంచ్ పబ్బు సతీష్**






కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జులై11)

గ్రామంలోని యువకులు సేవా భావం పెంపొందించుకుని గ్రామభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో ఊరు కోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం 9 వ వారం నిర్వహించారు. పాలక మండలి సభ్యులతో పాటు ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు,12 వార్డులో వార్డు సభ్యులతో కలిసి రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేశారు. పారిశుధ్యం పరిరక్షించుకోవడం లో ప్రజల భాగస్వామ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో యువకులు సేవా భావం పెంచుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓస్కుల కీర్తన, పుల్ల ఐలయ్య, ఎండబెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, గంధసిరి అనీల్, పుల్ల శ్రీనివాస్, మౌటం నాగరాజు, నాయకులు పిల్లి సతీష్, మార్క అశోక్, జన్ను బిక్షపతి, ప్రగతి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు బాలసాని దేవేందర్ గౌడ్, పాలక మండలి సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-హసన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నడీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**



కామారెడ్డి,జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ సంక్షేమ పాలనను ప్రజలకు చేరువ చేస్తున్న నేపథ్యంలో, మహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. అనంతరం హసన్‌పల్లి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందేలా గ్రామపంచాయతీ భవనం సమర్థవంతంగా వినియోగంలోకి రావాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి , గ్రామ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద యువతి వివాహానికి అండగా నిలిచిన సామాజికవేత్త తూడి లచ్చన్న



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక


రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబ యువతి మల్యాల వెన్నెల వివాహానికి సామాజికవేత్త తూడి లచ్చన్న ఆర్థిక సహాయం అందించి తన సేవా భావాన్ని చాటుకున్నారు. మల్యాల వెన్నెల (తండ్రి: శంకర్) వివాహం నిశ్చయమైనప్పటికీ, కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వెన్నెల తండ్రి కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో వివాహ ఏర్పాట్లు చేయడం కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న తూడి లచ్చన్న వెంటనే స్పందించి, వివాహానికి అవసరమైన పుస్తె మట్టెలను అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సహాయంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ తూడి లచ్చన్నకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఆయన సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం గొప్ప మానవతా సేవ అని, తూడి లచ్చన్న నిరంతరం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ సర్పంచ్ అమెరిశెట్టి గంగయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు..

# యువకులు సేవా భావం పెంపొందించుకోవాలి

**-ఊరుకోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం లో సర్పంచ్ పబ్బు సతీష్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జులై11)

గ్రామంలోని యువకులు సేవా భావం పెంపొందించుకుని గ్రామభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో ఊరు కోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం 9 వ వారం నిర్వహించారు. పాలక మండలి సభ్యులతో పాటు ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు,12 వార్డులో వార్డు సభ్యులతో కలిసి రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేశారు. పారిశుధ్యం పరిరక్షించుకోవడం లో ప్రజల



భాగస్వామ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో యువకులు సేవా భావం పెంచుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓస్కుల కీర్తన, పుల్ల ఐలయ్య, ఎండబెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, గంధసిరి అనీల్, పుల్ల శ్రీనివాస్,



మౌటం నాగరాజు, నాయకులు పిల్లి సతీష్, మార్క అశోక్, జన్ను బిక్షపతి, ప్రగతి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు బాలసాని దేవేందర్ గౌడ్, పాలక మండలి సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# రామమందిర చోరీలకు నిరసనగా వీహెచ్ మౌనదీక్ష

**-సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, ఆది శ్రీనివాస్**

ఇల్లంతకుంట, జూలై 11 తెలంగాణ పత్రిక

అయోధ్య రామమందిరం విరాళాల చోరీ వ్యవహారానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు శనివారం మౌన దీక్ష చేపట్టారు.ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో వీహెచ్ మౌనంగా కూర్చుని నిరసన తెలియజేశారు. ఆయన దీక్షకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల విరాళాలు స్వాహా కావడం దారుణం. భక్తితో ఇచ్చిన కానుకలను దొంగిలించడం వల్ల



కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. రామనామాన్ని నిత్యం స్మరించే కమలనాథులు ఈ చోరీలపై చోద్యం చూడటం విడ్డూరం. రామమందిరం అనేది కోట్లాది హిందువుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. అలాంటి పవిత్ర కార్యంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చడం సిగ్గుచేటు. కేంద్రం వెంటనే విరాళాల లెక్కలు బహిర్గతం చేయాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి."విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక. ఆయన పేరుతో అక్రమాలు చేస్తే ప్రజలు సహించరు. 2024



జనవరిలో ప్రారంభమైన రామమందిరంలో కేవలం రెండున్నరేళ్లలోనే ఇలాంటి ఘటనలు జరగడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది. దోషులకు శిక్ష పడాల్సిందే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వూట్కూరి వెంకటరమణారెడ్డి, గడ్డం నర్సయ్య, అలువాల కోటి, పసుల వెంకటి తోపాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 23 'చలో హైదరాబాద్' విజయవంతానికి జనజాగరణ బస్సు యాత్ర..

# భారీ బైక్ ర్యాలీ

**-ఓపీఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు**

కొత్తగూడెం: జూలై 11 తెలంగాణ పత్రిక

ఆగస్టు 23న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో శనివారం జనజాగరణ బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వందలాది మందితో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, తెలంగాణలో సీపీఎస్, యూపీఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలిత ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఓపీఎస్‌ను తెలంగాణలో కూడా ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ విధానం వల్ల పదవీ విరమణ అనంతరం



ఉద్యోగులకు అత్యల్ప పెన్షన్ మాత్రమే లభిస్తోందని, దీంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ప్రతి ఉద్యోగి ఆగస్టు 23న జరిగే 'చలో హైదరాబాద్' కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జేఏసీ కన్వీనర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, ఓపీఎస్ ఉద్యోగుల హక్కు అని, దానిని సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు సంగమేశ్వరరావు మాట్లా



డుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యంగా ముందుకు వచ్చి ఆగస్టు 23న జరిగే చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా నాయకులు రవి కూడా మాట్లాడుతూ ఓపీఎస్ సాధనకు ప్రతి ఉద్యోగి ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్‌శెట్టి రమేష్, ఉపాధ్యక్షురాలు ప్రమీల, ఖజాంచి లగడపాటి సురేష్, రామతులసితో పాటు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చల్‌గల్ లో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 11

జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటు కానున్న కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి జూలై 12వ తేదీ ఆదివారం ఉదయం 11.00 గంటలకు చల్‌గల్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన,సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత,వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. నిజామాబాద్ పార్లమెంట్



సభ్యులు అరవింద్ ధర్మపురి విశిష్ట అతిథిగా హాజరవుతుండగా, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దివాకొండ దామోదర్ రావు,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు జి.వంశీకృష్ణ, శాసన మండలి సభ్యులు,శాసన సభ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కేంద్రీయ విద్యాలయ సంఘటన హైదరాబాద్ రీజియన్ ఉప కమిషనర్ సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొననున్నారు.జిల్లాలో నాణ్యమైన కేంద్ర విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు జగిత్యాల జిల్లా కు ఒక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గంభీరావుపేటలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 11**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా అతి పురాతనమైన దేవస్థానంగా పేరు గాంచి 700 సంవత్సరాలుగా అఖండ దీపముతో వెలుగుచున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి టపాకాయలు కలుస్తూ లాంగ్ లీవ్ బండి సంజయ్ కుమార్ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత ఉన్నత





పదవిలో కొనసాగేలా ఆ దేవుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను తెలిపారు ప్రజల కోసం పోరాటమే జీవితంగా ధైర్యం, నిబద్ధతకు ప్రతీక ప్రజల హక్కుల కోసం నిరంతరం గళమెత్తే నాయకుడి నాయకత్వంలో మాకు శక్తి, మాకు స్ఫూర్తి ఆయన అడుగుజాడల్లో నిరంతరం నడుస్తూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో శ్రమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మైనార్టీ మోర్చా సెల్ అధ్యక్షులు వజిత్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కార్యదర్శులు రాజు స్వామి నాగరాజు గౌడ్ దేవేందర్ యాదవ్ నాయకులు బంద దేవయ్య సర్వోత్తమ్ గంట అశోక్ లక్ష్మీపురం రాజుగౌడ్ కిషన్ రావు ఆంజనేయులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ తిరుపతి బాలయ్య శ్రీనివాస్ చారి శ్రీనివాస్ గౌడ్ దేవేందర్ నాయక్ నవీన్ ఎల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**-సెయింట్ థెరిస్సా పాఠశాలలో విద్యార్థి నాయకత్వ ప్రమాణ స్వీకారోత్సవం**

**-ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్**

**ఆత్మకూరు, జూలై 11 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరులోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో శనివారం విద్యార్థి నాయకత్వ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన స్కూల్ క్యాబినెట్ సభ్యులు, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, క్రీడా నాయకులు తమ పదవులకు విధేయంగా పనిచేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని అన్నారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, సేవాభావం, క్రమశిక్షణ, నిజాయితీ,




సమయపాలన, జట్టు భావనతో ముందుండి నడిపించగల సామర్థ్యమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు. పాఠశాలల్లో నిర్వహించే ఇలాంటి నాయకత్వ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నైపుణ్యాలను పెంచుతాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు మంచి నడవడి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తి, సేవా దృక్పథం, పరస్పర సహకారం పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ జానీ మాట్లాడుతూ, విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నూతన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి అభినందించారు. అనంతరం వారు పాఠశాల జెండాకు సెల్యూట్ చేసి విధులను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల్, వైస్ ప్రిన్సిపాల్ జీనా,కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలి: కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక**

తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రవి గౌడ్ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకుల విద్యాసంస్థల్లో తరచూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మున్ననూరు ప్రాజెక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకులంలో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు



అస్వస్థతకు గురికావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి గురుకులంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని బీఆర్ఎస్‌వీ తీవ్రంగా ఖండిస్తోందని, గురుకుల విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మట్టి శ్రీనివాస్, సబల శేఖర్, బల్యాల ప్రవీణ్, బక్కని వేణుగోపాల్ యాదవ్, ఎస్.కె. జూనియర్, శివ, అనురాగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు, పండ్లు, విద్యా సామగ్రి పంపిణీ

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మానువాడ, కొదురుపాక, నీలోజిపల్లె గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు చాక్లెట్లు, అరటిపండ్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మారెడ్డి,



జనగాం లక్ష్మణ్, కొనుకటి హరీష్, అనుముల నరసయ్య, కొండం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారులకు విద్యా సామగ్రి, పండ్లు అందజేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భారతమాత ఆశీస్సులు, శ్రీరామచంద్రుని అనుగ్రహం, అమ్మవారి కృపా కటాక్షాలు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షులు

**-పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**కామారెడ్డి , జులై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మీరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక సహకారంతోమంజూరైన నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, మాగీ, వడ్డేపల్లి, మల్లూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో




ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే, జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నిరంతర సహకారం, ప్రత్యేక చొరవతో నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరితగతిన మంజూరై, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజాపండరి, సంబంధిత గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు చేరేలా క్షేత్రస్థాయిలో సర్ పరిశీలన

**-ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**



**కామారెడ్డి, జులై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గమహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిఎల్‌ఏ బిఎల్‌ఓలు నిర్వహిస్తున్న సర్‌ప్రక్రియను స్వయంగా పరిశీలించడంతో పాటు, ప్రజలకు సర్ ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరికి ఓటు హక్కు చేరేలా సర్ ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు, వివరాలు సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలో సర్ కార్యక్రమం అమలవుతున్న తీరును బి ఎల్ ఏ బి ఎల్ ఓలు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న విధులను పరిశీలించిన ఏలే మల్లికార్జున్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు సేవలందిస్తూ సర్ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న బిఎల్‌ఏ బిఎల్‌ఓ లు సేవలను ఆయన అభినందించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి, అవసరమైన వివరాలను సకాలంలో అందించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డిస్థానిక సర్పంచ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డిఎల్‌ఏ బిఎల్‌ఓ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# సర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

**- తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే,**



**నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక):**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియ పారదర్శకంగా నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో సర్ ప్రక్రియను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ తీరును తనిఖీ చేశారు. బూత్ లెవెల్ అధికారి(బీఎల్వో)తో మాట్లాడి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సర్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలిపారు. ఎలాంటి నిర్లక్ష్యం కారణంగా ఒక్క అర్హుడి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదన్నారు. బూత్ లెవెల్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సమాచారాన్ని అందించాలని కోరారు. దరఖాస్తులు స్వీకరించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన హరీశ్ రావు, ప్రతి ఓటరు సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారాలు సమర్పించాలని తెలిపారు. ఓటు హక్కునుకాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

-రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం
-మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి
-రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు
-సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి



కామారెడ్డి, జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ వి.విక్టర్, ఆర్ డి ఓ. గిరి, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపినారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, లీగల్ సమస్యలను పరిష్కరించినాము. దరఖాస్తుల తిరస్కరణలకు గల కారణాలను తెలియజేయాలని, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం, ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి 2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. అదే విధంగా తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. అలాగే సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల ఏకరూప దుస్తులన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి







-వర్షాలు లేని సమయాన్ని సద్వినియోగం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆదేశం
-రావులచెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి
-40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించే హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్
-మంథని మార్కెట్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి, సమీకృత కార్యాలయాల సముదాయం, రావులచెరువు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-11 ( తెలంగాణ పత్రిక )

మంథని పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంథని పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ ఏరియాను, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని, రావులచెరువు పునరుద్ధరణ పనులను, రావులచెరువు సమీపంలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్న హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించి అధికారులతో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని అన్ని పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా నిర్ణీత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంథనిలో నిర్మిస్తున్న మార్కెట్ ఏరియా, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, మార్కెట్ ఏరియాలో 100 ఫీట్ల రోడ్డు పనులను పరిశీలించి తరగతి గతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. రావులచెరువు పునరుద్ధరణ పనులను నాణ్యతతో పూర్తి చేసి చెరువును సంరక్షించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ రావులచెరువులోకి చేరకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం, భోజనం అందించే కార్యక్రమానికి అవసరమైన మౌలిక వసతులు, నిల్వ సదుపాయాలు, పంపిణీ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని సకాలంలో ప్రారంభించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరాజు, ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. కొడుకు ఎదుటే విషాదం

-స్కూటీ ఢీకొని కిందపడిన వ్యక్తిని ఢీకొట్టిన కారు
-ఘటనా స్థలంలోనే వ్యక్తి మృతి



నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కొడుకు కళ్ల ముందే తండ్రి ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రాజగోపాలపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నంగునూరుకు చెందిన బీమా పవార్ (38), తన కుమారుడు అరవింద్ పవార్‌తో కలిసి జిల్లెల్ల గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం రాత్రి సుమారు 8 గంటల సమయంలో రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతుండగా, బద్దిపడగ గ్రామం వైపు నుంచి నర్మెట సాయి నడుపుతున్న స్కూటీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి తండ్రి, కుమారుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో బీమా పవార్ రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో బద్దిపడగ వైపు నుంచి హైదరాబాద్‌కు చెందిన దాసు సంతోష్ కుమార్ నడుపుతున్న టీజీ36బీ7517 నంబర్ గల కారు అతివేగంగా వచ్చి రోడ్డుపై పడివున్న బీమా పవర్‌ను ఢీకొట్టింది. కారు కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో ఆయనకు కాళ్లు, చేతులు, ముఖంపై తీవ్ర గాయాలై ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదంలో కుమారుడు అరవింద్‌కు గాయాలైనట్లు సమాచారం. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.దీంతో రాజగోపాలపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య మీనా పవార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రాజగోపాలపేట ఎస్.ఐ. వివేక్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన స్కూటీ, కారు డ్రైవర్ల నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు. నంగునూరు గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# అక్రెడిటేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం

-కామారెడ్డిడీపీఆర్వో సరెండర్



కామారెడ్డి, జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి డీపీఆర్వో తిరుమలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐఅండ్ పీఆర్ కమిషనరేట్కు సరెండర్ చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం వహించడంతో పాటు వారిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.గత కొంత కాలంగా డీపీఆర్వోకు, జర్నలిస్టులకు మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. అక్రిడిటేషన్ కమిటీ ఫైనల్ చేసిన జాబితా ప్రకారం కార్డులు జారీ చేయడంలో డీపీఆర్వో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జర్నలిస్టులు అసంతృప్తితో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సమయంలో డీపీఆర్వో తీరును నిరసిస్తూ జర్నలిస్టులు ధర్నా కూడా చేపట్టారు. ఇటీవల అక్రెడిటేషన్ కార్డుల జారీ అంశంపై జర్నలిస్టులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా ఆమె తీరులో మార్పు రాకపోవడంతో బదిలీ చేయాలని లేదా సొంతశాఖకు సరెండర్ చేయాలని జర్నలిస్టులు పట్టుబట్టారు. దీంతో కలెక్టర్ చర్యలు తీసుకుని ఆమెను కమిషనరేట్ కు సరెండర్ చేశారు. ప్రస్తుతం ఇన్చార్జి డీపీఆర్వోగా అడిషనల్ కలెక్టర్ గిరికి బాధ్యతలు అప్పగించారు.

# కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటనకు ఘన స్వాగతం పలుకుదాం

-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు భారీగా పాల్గొనాలి: జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ పత్రిక):

సింగరేణి సంస్థకు తాటిచెర్ల బొగ్గు గనులను కేటాయించిన నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, తెలంగాణకు చెందిన ఎనిమిది మంది బీజేపీ శాసనసభ్యులు సోమవారం కొత్తగూడెం పర్యటించనున్నట్లు భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 40 వేల మంది



కార్మికులకు కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తూ, సంస్థ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోందని తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థకు విశేష సహకారం అందించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. సోమవారం జరగనున్న కొత్తగూడెం పర్యటనను విజయవంతం చేయాలని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి భూక్య రవి నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. రెహమతుల్లా, జిల్లా మీడియా కన్వీనర్ రామారావు, ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండల అధ్యక్షులు నవీన్, బలగం శ్రీధర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా వాసరి యాదమల్లు

-బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి
-విధేయతకు లభించిన గుర్తింపు

నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక):

భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా సీనియర్ బీజేపీ నాయకుడు, నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావులు ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, జిల్లాలోని ఇతర ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో సిద్ధిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీజేపీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. వారి సూచనలు, బీజేపీ జిల్లా నాయకుల అభిప్రాయాల మేరకు బీజేపీ పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యవర్గంలో నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు.

**విధేయతకు దక్కిన గుర్తింపు**

మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు బీజేపీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నంగునూరు బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షునిగా పార్టీ ఉనికిని





కాపాడారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా సేవలు అందించారు. తమ పార్టీలో చేరితే మంచి అవకాశాలు కల్పిస్తామని వివిధ పార్టీల నేతలు ఆహ్వానించినా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీని వదిలి పెట్టలేదు. వాసర యాదమల్లు నిబద్ధతను గుర్తించిన అధిష్టానం బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి ఎంపిక చేసింది.

**బీజేపీ బలోపేతానికి కృషి**

-బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా నియమితులైన వాసరి యాదమల్లు చెప్పారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ పాలనతో దేశ భద్రత సురక్షితంగా ఉంటుందని చెప్పారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావు, జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ కార్యవర్గ సభ్యుడు చొప్పదండి విద్యాసాగర్, ఇందుకు సహకరించిన జిల్లా, మండల బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీజేపీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# జీవో నెం.25ను వెంటనే సవరించాలి

-పీఆర్టీయూటీఎస్ డిమాండ్.
-పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, బిల్లులన్నీ నెల రోజుల్లో చెల్లించాలి
-జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర శర్మ

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూలై 11 (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందని పీఆర్టీయూటీఎస్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర శర్మ పేర్కొన్నారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గల్ మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తోకల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నరసింహారెడ్డి నాయకత్వంలో 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. వివిధ పాఠశాలలను సందర్శించిన శశిధర్ ఉపాధ్యాయులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు నెలల్లోనే పీఆర్సీ ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పీఆర్సీపై స్పష్టత ఇవ్వలేదన్నారు. వెంటనే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులన్నింటినీ నెల రోజుల్లోపు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్న జీవో




నెం.25ను వెంటనే సవరించాలని కోరారు. 60 మంది విద్యార్థులకు ఇద్దరు, 90 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనే నిబంధన వల్ల గ్రామీణ ప్రాథమిక పాఠశాలల విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు తమ జీతాల నుంచి దాచుకున్న జీపీఎఫ్, సరెండర్ లీవ్ బిల్లులు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. 30 సంవత్సరాలు సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాలు కూడా సకాలంలో అందడం లేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు చేసి 2003 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయుల అన్ని పెండింగ్ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పీఆర్టీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని శశిధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తోకల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ కన్నుమూత



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11 (తెలంగాణ పత్రిక):

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ శనివారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణం పాత్రికేయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం సాయంత్రం సుమారు 5:30 గంటలకు అస్వస్థతకు గురైన ఆయనను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గజ్జెల శ్రీనివాస్ నిర్భయంగా, నిష్పాక్షికంగా వార్తలను ప్రజలకు అందించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య అమృత, కుమార్తెలు భార్గవి (16), సాయి శరణ్య (12), కుమారుడు సృజన్ (7) ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని, తగిన ఆర్థిక సహాయం అందించాలని పలువురు జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గజ్జెల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రార్థించారు.

## మద్యానికి బానిసై పారిశుద్ధ కార్మికుడు ఆత్మహత్య

తానూర్: 11జూలై (తెలంగాణ పత్రిక)



మద్యానికి బానిసై చేసిన అప్పులు తీర్చ మార్గం లేక కోలూర్ గ్రామానికి చెందిన వాగ్మారే నాగోరావ్( 28)గత ఏడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ లో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వచ్చిన వేతనం సరిపోక ఇంటి అవసరాలకు, అప్పు చేశాడు. చేసిన అప్పు ఇలా తీర్చాలో దిగులుతో వారం రోజుల నుంచి ఎక్కువగా మద్యం సేవించి వచ్చి భార్యతో చేసిన అప్పు ఇలా తీర్చాలో తెలియడం లేదు అంటూ భార్యతో చెప్పేవాడు. మనస్తాపనికి గురైన ఆయన సొంత చేన్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన అక్కడి రైతులు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో ఏ ఎస్సై భాను ఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. భార్య లక్ష్మీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు. మృతుడికి ఒక కుమార్తె ఉంది.

## సీఎంరేవంత్ రెడ్డికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సవాల్


కామారెడ్డి ,జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



‘కొడంగల్ అయినా కామారెడ్డి అయిన ప్రజల తీర్పుకు నేను సిద్ధం. పోటీకి నేను సిద్ధంగా ఉన్నా అనిఎవరు ఓడితే వారు రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధంగా ఉండా ల ని కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ఈ మేరకు శనివారం ఒక టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి జెడ్పిటిసి స్థాయి నుండి ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎంపీ పదవులు చేపట్టి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా పదవులు చేపట్టాడని ఆయన వివరించారు జడ్పిటిసిగా అక్కడి ప్రాంత ప్రజలకు ఏం చేశారు ఎమ్మెల్యే సీగా ఏం చేశారు ఎంపీగా ఏం చేశారు ఒకసారి ఆ ప్రాంతానికి వెళ్లి చూసుకుంటే అర్థమవుతుందని రమణారెడ్డి అన్నారు. ఏదేమైనా కొడంగల్ కామారెడ్డి రెండు నియోజకవర్గాలలో తాను రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తానని ఆ ఎన్నికలలో ఓడిపోయిన వారు రాజకీయ సన్యాసం తీసుకోవాలని రమణారెడ్డి సవాల్ విసిరారు.

# తెలంగాణలో తొలిసారి సాంకేతిక విద్యకు నాంది

-ప్రభుత్వవిద్యకు సాంకేతికత ను చేరువ చేసే మరో కీలక అడుగు
-జన్వాడ ఉన్నత పాఠశాలలో మూడు హ్యూమనాయిడ్ రోబో టీచర్లు




రంగారెడ్డి జిల్లా(తెలంగాణ పత్రిక) ప్రత్యేక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు హ్యూమనాయిడ్ రోబో టీచర్లు త్వరలో బోధన ప్రారంభించనున్నాయి. ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక బోధన, మెంటరింగ్, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, సాంకేతిక ఆధారిత విద్యకు కొత్త దిశ లభించనుంది. దీంతో జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ లో ఈ సదుపాయం పొందిన తొలి ప్రభుత్వ పాఠశాలగా నిలవనుంది. తెలంగాణలో ప్రభుత్వ విద్యకు సాంకేతికతను మరింత చేరువ చేసే మరో కీలక అడుగు పడింది. సుమారు 750 మంది విద్యార్థులు చదువుతున్న రంగారెడ్డిజిల్లా జన్వాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో త్వరలో మూడు హ్యూమనాయిడ్ రోబోటిక్ టీచర్లు సేవలందించనున్నారు. సాధారణ తరగతి గదుల్లోనే ఈ రోబో టీచర్లు బోధనలో భాగమవ్వడం ద్వారా తెలంగాణలో ఈ తరహా సదుపాయం అందుకున్న తొలి ప్రభుత్వ పాఠశాలగా జన్వాడ జెడ్పీహెచ్ఎస్ నిలవనుంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం ఎంఓయూ కుదుర్చుకుంది. జూలై 8న జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా ఫ్రాజ్ తమ సంస్థల తరఫున ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆధునిక బోధనతో పాటు విద్యా సహకారం, మెంటరింగ్, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, పలు విద్యా కార్యకలాపాలు నిర్వహించనున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిసి సర్వీస్ లెర్నింగ్, స్కూల్ ట్విన్నింగ్ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. ప్రభుత్వవిద్యకు సాంకేతికత ను చేరువ చేసే మరో కీలక అడుగు తెలంగాణలో ప్రభుత్వ విద్యకు సాంకేతికతను మరింత చేరువ చేసే మరో కీలక అడుగు పడింది. సుమారు 750 మంది విద్యార్థులు చదువుతున్న రంగారెడ్డిజిల్లా జన్వాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్వరలో మూడు హ్యూమనాయిడ్ రోబోటిక్ టీచర్లు సేవలందించనున్నారు. సాధారణ తరగతి గదుల్లోనే ఈ రోబో టీచర్లు బోధనలో భాగమవ్వడం ద్వారా తెలంగాణలో ఈ తరహా సదుపాయం అందుకున్న తొలి ప్రభుత్వ పాఠశాలగా జన్వాడ జెడ్పీహెచ్ఎస్ నిలవనుంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది జూలై 8న జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా ఫ్రాజ్ తమ సంస్థల తరఫున ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆధునిక బోధనతో పాటు విద్యా సహకారం, మెంటరింగ్, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, పలు విద్యా కార్యకలాపాలు నిర్వహించనున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిసి సర్వీస్ లెర్నింగ్, స్కూల్ ట్విన్నింగ్ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా ఫ్రాజ్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి తన పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడానికి అవసరమైన నాణ్యమైన విద్యను అందించే స్థిరమైన నమూనాను రూపొందించాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి మేము భాగస్వాములమవుతున్నందుకు సంతోషంగా ఉంది అని తెలిపారు. ఇండస్ స్కూల్స్ కమ్యూనిటీ స్కూల్ ప్రాజెక్ట్ హెడ్ శామ్యూల్ జోసెఫ్ తెలిపిన వివరాల ప్రకారం, గత ఎనిమిది నెలలుగా జన్వాడ పాఠశాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పాత భవనం శిథిలావస్థలో ఉండటంతో పాటు విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో, కొత్తగా జీ ప్లస్ 2 భవనాన్ని నిర్మించారు. విశాలమైన తరగతి గదులు, మెరుగైన మౌలిక సదుపాయాలతో విద్యార్థులకు అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేశారు ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాన్ని ఐదేళ్ల క్రితం కొండకల్ ప్రభుత్వ పాఠశాల లో కూడా చేపట్టామని శామ్యూల్ జోసెఫ్ తెలిపారు. అక్కడ ప్రాథమిక పాఠశాలను పునర్నిర్మించడంతో పాటు ఉన్నత తరగతుల విద్యార్థుల కోసం సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జన్వాడ పాఠశాలను ఎంపిక చేయడానికి ఇండస్ స్కూల్ క్యాంపస్‌కు సమీపంలో ఉండటమే కాకుండా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువుతుండటం, మెరుగైన విద్యా వసతులు అవసరమవడం ప్రధాన కారణాలని ఆయన వివరించారు. రోబోటిక్ టీచర్ల ప్రవేశం, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో జన్వాడ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక ఆధారిత విద్యకు ఆదర్శంగా నిలవనుందని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ సృష్టించిన కృత్రిమ కరవు’

-కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు
-తిమ్మాయిపల్లిలో పెద్దమ్మ ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు

నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక):





రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే సృష్టించిన “కృత్రిమ కరవు” అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో గోదావరి నదిలో సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవసరమైన కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని ఆరోపించారు. ఇది ప్రకృతి సృష్టించిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతాంగంపై పడిన భారమని అన్నారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం ఎలాంటి కరువు వచ్చినా రైతులకు సాగునీరు అందించడమేనని పేర్కొన్నారు. వెంటనే మోటార్లు ప్రారంభిస్తే రంగనాయకసాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని సుమారు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరం కూడా సాగులోకి రాలేదన్న కాంగ్రెస్ ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని, దానికి తిమ్మాయిపల్లి గ్రామమే ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు. ఒకప్పుడు తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో గంటల తరబడి ఎదురు చూసే గ్రామం నేడు కాళేశ్వరం జలాలతో పచ్చని పంటలతో కళకళలాడుతోందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయ వనరుగా మారిందని హరీష్ రావు తెలిపారు. సమీపంలోని నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల రైతులు పండించిన గెలలకు మంచి ధర లభిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదికి 12 నెలల జీతాలు వస్తే, ఆయిల్ పామ్ రైతులకు ప్రతి 20 రోజులకు ఒకసారి చొప్పున ఏడాదికి దాదాపు 15 సార్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని చెప్పారు. మరింత మంది రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని పిలుపునిచ్చారు. తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, తమ హయాంలో గ్రామంలో కమ్యూనిటీ భవనాలు నిర్మించడం, అన్ని దేవాలయాలకు అవసరమైన సహకారం అందించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. చివరగా, రేవంత్ రెడ్డి తన పట్టుదలను వీడి వెంటనే కాళేశ్వరం మోటార్లను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించే నిర్ణయం తీసుకోవాలని, అలాంటి సద్బుద్ధిని పెద్దమ్మ తల్లి ఆయనకు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు హరీశ్ రావు పేర్కొన్నారు.

# తిమ్మాయిపల్లికి డిజిటల్ భద్రత కవచం

-సీసీ కెమెరాలను ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
-గ్రామాల్లో భద్రతకు సాంకేతికతే బలమైన ఆయుధం
-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక):





గ్రామీణ ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రారంభించారు. గ్రామ ప్రజల సమక్షంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో ప్రతి గ్రామం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భద్రతను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడంతో పాటు దొంగతనాలు, ఇతర నేరాలను నివారించేందుకు ఎంతో ఉపయోగప డుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు దర్యాప్తుకు సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి అనేది కేవలం మౌలిక వసతుల కల్పనతోనే పరిమితం కాదని, ప్రజల ప్రాణ, ఆస్తులకు భద్రత కల్పించడం కూడా అభివృద్ధిలో అంతర్భాగమేనని అన్నారు. గ్రామస్తులు, యువత, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామ భద్రతకు బాధ్యత వహిస్తూ సీసీ కెమెరాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తిమ్మాయిపల్లిలో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలు గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రజల్లో భద్రతపై విశ్వాసాన్ని పెంపొందిస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నంగునూరులో అల్ప-స్థాయి వంతెన నిర్మాణానికి శ్రీకారం

-రూ.55 లక్షలతో కానుగు వాగుపై వంతెన పనులకు భూమిపూజ
-మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కృషితో నిధుల మంజూరు

నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని కానుగు వాగుపై ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అల్ప-స్థాయి వంతెన నిర్మాణానికి శనివారం శ్రీకారం చుట్టారు. నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి డా. వివేక్ వెంకటస్వామి చొరవతో, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక కృషి ఫలితంగా ఈ వంతెన నిర్మాణానికి రూ.55 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. గత పాలనలో ప్రతిపాదనలకే పరిమితమైన ఈ వంతెన నిర్మాణానికి ప్రస్తుతం నిధులు సమకూరడం స్థానిక ప్రజలకు ఆనందాన్ని కలిగించిందన్నారు. కానుగు వాగుపై వంతెన నిర్మాణం పూర్తయితే ఘనపురం, నంగునూరు, రాంనగర్ గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడంలో ఇబ్బందులు తొలిగి పోతాయని చెప్పారు. రామాలయం, పెద్దమ్మ దేవాలయానికి వెళ్లే భక్తులకు సైతం సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఇంచార్జి మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, నిధుల కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు దేవులపల్లి యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రాగుల కృష్ణ, చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, దాసరి కిషన్, బొల్లు సంజీవ్, రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్, దేవులపల్లి భూమయ్య, సురేష్, ఎల్లుపల్లి రాజు, అనిల్, అనరాజు చందు, ఆంజనేయులు, పురుషోత్తం, అలీమ్, చంద్ పాషా, సత్యనారాయణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు హాజరై వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వలస వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడిన బాధితులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, జూలై 9న మహారాష్ట్ర రాష్ట్రం చంద్రపూర్ జిల్లాకు చెందిన వలస వ్యవసాయ కూలీలు కొదురుపాక గ్రామ రైతు గంగాధర్ అనిల్‌కు చెందిన టాటా ఏస్ వాహనంలో వరి నాటు పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా, అనుపురం గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు వలస కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపించిన ఆయన, ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే తెలంగాణకు ఉపాధి కోసం వచ్చే వలస కార్మికుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, లేబర్ శాఖ ద్వారా రవాణా భద్రతపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ సిద్ధిపేట జిల్లా చైర్మన్ గా తప్పెట శంకర్ నియామకం

**-ఏఐసీసీ ఆమోదంతో నియామక పత్రం అందజేత**
**-ఢిల్లీలో అధికారిక ప్రకటన**

నంగునూరు, జూలై 11(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా చైర్మన్ గా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన తప్పెట శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఆమోదం తెలిపింది. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు నియామక పత్రాన్ని తప్పెట శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, వాటిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు సమర్ధవంతంగా ఎలా సమాధానం చెప్పాలనే అంశాలపై ఏఐసీసీ, టీపీసీసీ నాయకుల మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేయడంలో



భాగంగా సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ కొత్త కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో జిల్లా చైర్మన్ గా తప్పెట శంకర్‌ను నియమించగా, కొత్తూరి నరహరి, బండమీది తిరుపతిలను జిల్లా వైస్ చైర్మన్‌లుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నియామక పత్రం అందుకున్న అనంతరం తప్పెట శంకర్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సెల్ ను మరింత చురుకుగా పనిచేసేలా కృషి చేస్తానని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని



పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర నాయకుడు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్లు కొమ్ము విజయ్‌కుమార్, దుర్గం శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నియామకంతో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కొత్త నాయకత్వం లభించిందని, జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలకు మరింత ఊపు వచ్చే అవకాశము ఉందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

# ఏ బి స్విచ్ ల. ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలి

**-వారంలోగా కరెంటు సమస్యకు పరిష్కారం**
**-సర్పంచ్ఐరెని నరసయ్య**

కామారెడ్డి, జులై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాదోమకొండ లో ప్రతిరోజు కరెంటు కోతతో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని దోమకొండ సర్పంచ్ ఐరిని నరసయ్య రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని కోరగా ఆయన వరంగల్ సిఎండి వరుణ్ రెడ్డికి ఫోన్ చేసి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. దీనికి స్పందించిన డి ఈ నందకుమార్ గ్రామపంచాయతీలో సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దోమకొండలో ప్రతిరోజు 10 12 సార్లు కరెంటు పోతుందని. కరెంటు లేకపోవడంతో అనేకమంది అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని డిఈ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ



దోమకొండ పట్టణంలో కరెంటు కూత లేకుండా ఉండే విధంగా ఏ బి స్విచ్లు ఏర్పాటు చేయాలని. దానికి అవసరమైన ప్రతిపాదనను వెంటనే తయారు చేయాలని. వారంలోగా ఈ సమస్యలను పరిష్కరిస్తానని డి ఈ సర్పంచ్ కు హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో 325 పై వేర్ లోడును ఏర్పాటు చేయాలని డి ఈ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఐరన్ స్తంభాలు తీసి వెంటనే సిమెంటు స్తంభాలు వేయాలని. రోడ్డుపై ఉన్న స్తంభాలను తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో అధిక లోడు ఉండడంతో మరో 100 కె.వి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీధిలైట్ల లోడు కోసం ప్రత్యేక ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ నరసయ్య డిఈ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కరించేందుకు ప్రతిపాదన తయారు చేయాలని ఏడిఏ సుదర్శన్ రెడ్డిని ఆదేశించారు. వారం పది రోజుల్లో కరెంటు సమస్యలు దోమకొండ చూస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్లకి కృతజ్ఞతలు తెలియజేశారు. డి ఈ వెంట ఏ డి ఏ సుదర్శన్ రెడ్డి. చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బత్తిని సిద్ధ రాములు. వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్. కటిక శ్రీనివాస్. నాయకులు కుల సంతోష్ శంకర్. సిబ్బంది శంకర్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

# మద్యం అమ్మితే రూ.లక్ష జరిమానా

**-ఆర్గొండలో మద్యపానాన్ని నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం**

కామారెడ్డి, జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తుండటంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా పల్లెల్లో బెల్టు షాపులలో ఎప్పుడు పడితే అప్పుడు మద్యం లభిస్తుండటంతో సాధారణ కూలి చేసుకునే ప్రజలతో పాటు యువత మద్యానికి బానిసలవుతున్నారు. ఈ క్రమంలో రాజంపేట మండలం ఆర్గొండ గ్రామస్తులు మద్యపానం నిషేధిస్తూ తీర్మానం చేశారు. గురువారం గ్రామంలో సర్పంచ్ విక్రాంత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో మద్యం విక్రయాలు జరపడం వల్ల కలిగే పరిణామాలపై తీవ్రంగా చర్చించారు. మద్యం విక్రయాలకు చెక్



పెడుతూ ఊరంతా ఒక్కటిగా నిర్ణయానికి వచ్చారు. గ్రామంలో మద్యపానం నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇకపై గ్రామంలో మద్యం విక్రయాలు జరిపితే రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్మానించారు. అలాగే గ్రామస్తుల నిర్ణయాన్ని లెక్క చేయకుండా చాటుగా విక్రయాలు జరిపినట్టుగా తెలిస్తే సమాచారం అందించిన వారికి రూ.10 వేలు బహుమతి ప్రకటించారు. గ్రామ శివారులోని బస్వన్నపల్లి వరకు ఈ తీర్మానం వర్తిస్తుందని పేర్కొన్నారు.

# కోట్లతో వేసిన రోడ్లు కేజీ వీల్స్‌తో పాడైపోతున్నాయంటూ ఆందోళన

**-వరినాట్ల సీజన్‌లో రహదారులకు ముప్పు.. ఇనుప చక్రాల ట్రాక్టర్లతో పెరుగుతున్న నష్టం**
**-బీటీ రోడ్లపై కేజీ వీల్స్ నిషేధించాలని వాహనదారుల డిమాండ్**
**-కేజీ వీల్స్‌తో బీటీ రోడ్లు ధ్వంసం.. అధికారుల చర్యల కోసం ఎదురుచూపులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 11 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో వరినాట్ల సీజన్ ప్రారంభం కావడంతో ట్రాక్టర్లకు అమర్చిన ఇనుప కేజీ వీల్స్ (కేజ్ వీల్స్) బీటీ రహదారులపై సంచరిస్తుండటంతో రోడ్లు వేగంగా దెబ్బతింటున్నాయని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పొలాల్లో బురదలో పనిచేసేందుకు ఉపయోగించే కేజీ వీల్స్‌ను తొలగించకుండా నేరుగా బీటీ రోడ్లపై ట్రాక్టర్లు నడపడం వల్ల రహదారుల ఉపరితలం పూర్తిగా చెదిరిపోతోందని ప్రజలు చెబుతున్నారు. ఇనుప చక్రాల ఒత్తిడికి రోడ్లపై లోతైన గాట్లు, గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన బీటీ రహదారులు కొద్ది రోజుల్లోనే ధ్వంసమవుతుండడం ఆందోళన కలిగించే విషయమని స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్లు పాడవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణం కష్టంగా మారడంతో పాటు అత్యవసర సేవలు,



విద్యార్థుల రాకపోకలు, రైతుల రవాణాపైనా తీవ్ర ప్రభావం పడుతోందని చెబుతున్నారు. వ్యవసాయ అవసరాల కోసం కేజీ వీల్స్ వినియోగించడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే బీటీ రహదారులపై వాటితో ట్రాక్టర్లను నడపకుండా కఠినంగా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. రవాణా శాఖ, పోలీసు శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీ రహదారులను కాపాడేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, లేకపోతే ప్రతి వరినాట్ల సీజన్‌లో కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారులు దెబ్బతిని ప్రజాధనం వృథా కావడంతో పాటు ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# ఎస్ఐఆర్-2026ను పారదర్శకంగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



(తెలంగాణ పత్రిక) జూలై 11 బెల్లంపల్లి : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించి,అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్,పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని, ఓటరు జాబితాలో నమోదు చేసే దిశగా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని 4 వార్డులను సందర్శించి ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయాలని, ఫారాల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో మరింత విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను మండల విద్యాధికారితో కలిసి సందర్శించి రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యాభ్యాసం,వసతి, భోజనం,త్రాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత, మెనూ అమలు తీరును పరిశీలించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం,పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలు పెంపొందేలా నాణ్యమైన బోధన అందించాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్,బూదఖుర్ద్ గ్రామపంచాయతీలలోని కాశిరెడ్డిపల్లి లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా సృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలురు,బాలికల పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,విద్యార్థుల హాజరు, పరిసరాలు, భోజనశాల,తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులలో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా బోధన చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాముడు హుండిచోరి పై భక్తుడి మౌన పోరాట దీక్ష

తెలంగాణ పత్రిక ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రామోజీపేట రామాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి .హనుమంతరావు మౌన దీక్ష బిఓట్ చోరీ నోట్ చోరీ హుండీ చోరీ అంటూ సంచలన వ్యాఖ్యలు. బివిహెచ్పి ఆర్ఎస్ఎస్ ఎందుకు నోరు మెదపడం లేదంటూ సూటి ప్రశ్న బిభద్రాచలం, జంతర్ మంతర్ వద్ద కూడా మౌన దీక్షలు. ప్రజలు ఆలయాల వద్ద నిరసన దీక్షలు చేయాలని పిలుపు.బి సిబిఐ విచారణకు డిమాండ్. రాజన్న సిరిసిల్ల. జులై 11. అయోధ్య రామాలయంలో హుండీ చోరీ విషయం భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని కేంద్రం తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రామోజీ పేట హనుమాన్ దేవాలయం వద్ద మౌన పోరాట దీక్షను చేపట్టారు. 35 నిమిషాల మౌన దీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది రాజకీయాల కోసం చేసే దీక్ష కాదని రాముడి కోసం హనుమంతుడు చేస్తున్న నిరసన దీక్ష అనే వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా రాముడి హుండీ చోరి విషయంలో భక్తుడిగా చేస్తున్న మౌన పోరాట దీక్ష అని అన్నారు. ప్రజల బాగుకోసం వనవాసం చేసిన రాముడి సంబంధించిన ఆస్తులకే రక్షణ లేకపోవడం భక్తుడిగా బాధ కలిగించిందని అన్నారు. తిరుపతి లాంటి ఆలయాలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి భక్తులు వస్తారని ప్రతి పైసాకు అక్కడ లెక్క ఉంటుందని తెలిపారు. అయోధ్య రామాలయం హుండీ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి లెక్కలు లేకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు. వెండి బంగారు ఇటుకలతో పాటు భక్తులు కానుకల రూపంలో అందించిన విరాళాలపై భక్తులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. వందల కోట్లలో హుండీ డబ్బులు మాయమైన మౌనం వహించడం ప్రధాని మోడీ అమిత్ షా, యోగి మౌనం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తామే హిందువులం అంటూ చెప్పుకుంటున్న విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాముడికి భక్తులు ఇచ్చిన విరాళాలు మాయమైన ప్రశ్నించక మౌనం వహించడంపై మండిపడ్డారు. బి.జె.పి ఆఖరికి ఓట్ చోరీ నోట్ చోరీ నుంచి హుండీ చోరీ దాకా వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉండే సీట్ కాకుండా హుండీ చోరీపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వీలున్నచోట రాష్ట్రవ్యాప్తంగా భక్తులు ప్రతి ఆలయంలో కనీసం 10 నిమిషాలైనా మౌన దీక్షలు చేసి తమ నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. తాను త్వరలో భద్రాచలం రాముని గుడిలో మౌన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 20న దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కూడా మౌన దీక్షలు చేస్తాని స్పష్టం చేశారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో భక్తుడిగా తాను కూడా అయోధ్య రామాలయానికి విరాళాలు ఇచ్చానాని గుర్తు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న హుండీ చోరీ విషయంలో నిష్పక్షపాతంగా కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేనమామ హత్య కేసు ఛేదించిన సిరిసిల్ల పోలీసులు.. నిందితుడు అరెస్ట్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 11, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పరిధిలో జరిగిన మేనమామ హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, హత్యకు ఉపయోగించిన బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్టైన నిందితుడు పుప్పాల శ్రీకాంత్ (35), తండ్రి రాజయ్య, బి.వై.నగర్, సిరిసిల్లకు చెందినవాడు. ప్రస్తుతం వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీలో నివాసముంటున్నాడు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాంత్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే గత కొంతకాలంగా మద్యానికి బానిసై పనులు చేయకుండా జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండగా, సుమారు ఆరు సంవత్సరాల క్రితం అతని భార్య ఇద్దరు పిల్లలతో కలిసి విడిపోయింది.తన తల్లితో కలిసి నివసిస్తున్న సమయంలో మద్యం కోసం తరచూ డబ్బులు అడిగి వేధించేవాడని తెలిపారు. ఐదు నెలల క్రితం తల్లి తన సోదరుడు రాగుల ఎల్లయ్య ఇంటికి వెళ్లగా, అక్కడ కూడా డబ్బుల కోసం గొడవపడడంతో ఎల్లయ్య అందరి సమక్షంలో మందలించి కొట్టాడని చెప్పారు. దీంతో తన మేనమామపై శ్రీకాంత్ తీవ్ర కక్ష పెంచుకున్నాడని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఎల్లయ్యకు భార్యా పిల్లలు లేకపోవడంతో అతడిని హత్య చేస్తే ఇల్లు తనకు దక్కుతుందని భావించి పథకం రచించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. నాలుగు నెలల క్రితం తల్లి మరణించడంతో తన ఖర్చులకు డబ్బులు ఇచ్చేవారు ఎవరూ లేకపోవడంతో మేనమామను హత్య చేసి, ఇంటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడని తెలిపారు.జూలై 4న సిరిసిల్ల మార్కెట్‌లో రాగుల ఎల్లయ్యను కలిసిన శ్రీకాంత్, ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం అతడిని పెద్దూరు శివారుకు తీసుకెళ్లి కల్లు, మద్యం తాగించాడు. బాధితుడు మత్తులోకి వెళ్లిన అనంతరం గొంతు నులిమి హత్యకు ప్రయత్నించగా ప్రతిఘటించడంతో, సమీపంలో ఉన్న బండరాయితో తలపై బలంగా మోది హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం శవాన్ని పాత బట్టలతో కప్పి అక్కడి నుంచి పరారయ్యాడని వివరించారు.మరుసటి రోజు రాగుల ఎల్లయ్య కనిపించడం లేదని ఆయన బంధువు రాగుల శారద సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హైదరాబాద్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న నిందితుడిని సిరిసిల్ల ఎల్లమ్మ చౌక్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని, అనంతరం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ వెల్లడించారు.

## మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం ఎస్ బి ఐ మేనేజర్ భాస్కర్

ఓదెల. జులై 11 తెలంగాణ పత్రిక





కొన్ని ఏళ్లుగా ఓదెల గ్రామంలో ఎస్ బి ఐ బ్యాంకు సేవల కోసం అనేక వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా ఎస్బిఐ అధికారులు స్పందించి ఎట్టకేలకు ఓదెల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ని ఏర్పాటు చేశారు ఈ బ్యాంకు శనివారం ఘనంగా పూజలు నిర్వహించి బ్యాంకు ను ప్రారంభించారు ఈ సందర్భంగా మేనేజర్ భాస్కర్ గొల్ల మాట్లాడుతూ ఈరోజు పూజ నిర్వహించడం జరిగిందని సోమవారం నుండి బ్యాంకు సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ప్రజలంతా బ్యాంకును వినియోగించుకోవాలని అన్నారు మండలంలోని 22 గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని కొత్త ఖాతాలు ప్రారంభం తో పాటు వివిధ రకాల రుణాలు ఇతర బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మాట్లాడుతూ ఓదెల గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన బ్యాంకు వదలకు రావడం ఎంతో సంతోషకరమైన విషయం అని బ్యాంకు రావడం కోసం అనేకమంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారని వారి కోరిక ఫలించి బ్యాంకు ను ప్రారంభించుకోవడం జరిగిందని ప్రజలంతా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ భాస్కర్ గొల్ల తో పాటు క్యాషియర్ క్రాంతి సపోర్ట్ స్టాఫ్ రమణ సర్పంచ్ సతీష్ మరియు వార్డు సభ్యులు దూలం సదానందం తో పాటు. వ్యాపారవేత్త సంతోష్. తదితరులు పాల్గొన్నారు

# ఇండస్ట్రీలో విషాదం.. సింగర్ ఎస్ జానకి మృతి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి:





టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుందిలి. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మైసూర్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జానకి మృ తుదిశ్వాస విడిచారు. ఎస్. జానకి ఒక చిన్న పాపలా ఆమె పాడగలదు.టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మైసూర్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జానకి మృ తుదిశ్వాస విడిచారు. ఎస్. జానకి ఒక చిన్న పాపలా ఆమె పాడగలదు. ఎలాంటి సందర్భాన్నైనా తన గళంలో పలికించగలదు. జానకి తన 60 సంవత్సరాల పైన సినీ జీవితంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో దాదాపు 50,000 పైగా పాటలు పాడారు. వీటిలో మలయాళం, కన్నడ భాషలలో పాడినవే ఎక్కువ. ఈమె ఉత్తమ గాయనిగా జాతీయ పురస్కారం 4 సార్లు, వివిధ రాష్ట్రాల నుంచి 31 సార్లు పొందారుతెలుగు చలనచిత్ర సంగీత చరిత్రలో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు ఎస్ జానకి. ముఖ్యంగా దక్షిణ భారత సినీ పరిశ్రమలో తన అద్భుతమైన స్వరంతో కొన్ని దశాబ్దాల పాటు శ్రోతలను ఓలలాడించిన మహోన్నత గాయని ఆమె. సినీ అభిమానులు, సంగీత ప్రియులు ఆమెను గౌరవంగా 'జానకమ్మ' అని పిలుచుకుంటారు. జానకమ్మ 1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో ఉద్యోగ రీత్యా కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చిన్నతనం నుంచే సంగీతంపై ఉన్న ఆసక్తితో నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద సంగీతంలో ప్రాథమిక శిక్షణ పొందారు. మూడవ ఏట నుంచి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయట్టు' ద్వారా ఆమె గాయనిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈ చిత్రానికి టి.చలపతిరావు సంగీతం అందించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' సినిమాలోని "నీ నవ్వే నీ జగాన..." అనే పాటతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఆమె వెనక్కి తిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు హిందీ, ఒడియా వంటి దాదాపు 17 భాషల్లో 50,000 పైగా పాటలు పాడి భారతీయ సంగీత రికార్డుల్లో నిలిచారు. చిన్న పిల్లల గొంతుతో పాడాలన్నా, పండితులను మెప్పించే శాస్త్రీయ సంగీతమైనా, పల్లె పదాల జానపదాలైనా జానకమ్మకు వెన్నతో పెట్టిన విద్య. 'స్వాతిముత్యం' సినిమాలో "చిన్నారి పొన్నారి కిట్టయ్య..." పాటలో ఆమె పలికించిన పసితనం ఎప్పటికీ మరువలేనిది. పాటలో భావాన్ని, ఎమోషన్‌ను పలకించడంలో ఆమె శైలి ప్రత్యేకం. గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి ఆమె పాడిన వేలాది యుగళ గీతాలు (Duets) టాలీవుడ్‌లో ఒక సువర్ణ అధ్యాయం. ఉత్తమ గాయనిగా 4 జాతీయ అవార్డులు అందుకున్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బోలెడన్ని నంది అవార్డులు ,ఇతర రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకున్నారు. మైసూరు విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ వచ్చింది. 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' అవార్డును, దక్షిణ భారత కళాకారులకు దక్కాల్సిన గుర్తింపు ఆలస్యంగా దక్కిందనే కారణంతో ఆమె నమ్రతతో తిరస్కరించడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనం అనే చెప్పాలి.

## ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రభుత్వ లక్ష్యం




తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం హుజుర్నగర్ లో 3.52 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని,తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని,35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చామని అన్నారు.మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని,కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.తదుపరి ఆహార,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు,మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్‌నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్,ఆర్డీవో శ్రీనివాసులు,తాహసిల్దార్ కవిత పట్టణ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143